




ప్రజాజ్యోతి

ఖమ్మం

ఆదివారం 24-3-2024 పేజీలు : 6


# పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు ఉండేలా చూసుకోవాలి

**పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనలను మున్సిపల్ కమిషనర్‌తో కలిసి తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం ప్రతినిధి మార్చి 23 ప్రజా జ్యోతి: పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌళిక వసతుల కల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శనివారం కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభితో కలిసి, ఖమ్మం అర్బన్ మండలం బల్లెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలాజినగర్ యూపీహెచ్ కాలనీలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఖానాపురం లోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలను సందర్శించి, పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్, రన్నింగ్ వాటర్ తో టాయిలెట్ తదితర అన్ని మౌళిక సదుపాయాలు వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కాంపౌండ్ వాల్ లేని పోలింగ్ కేంద్రాల పాఠశాలలకు వెంటనే నిర్మించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒకే లోకేషన్ లో ఒకటికి మించి ఎక్కువ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ఉన్నచోట, క్యూ రద్దీ, భద్రతా సమస్యలు తలెత్తకుండా వేర్వేరు బ్లాకులో పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రం లోపల ఫ్యాన్లు, లైట్లు వుండేలా, కేంద్రం వెలుపల వెలుతురు వుండేలా లైటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. ఓటర్లకు, పోలింగ్ సిబ్బంది కి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా నగరపాలక సంస్థ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, మండల విద్యాధికారి శ్రీనివాసరావు, డిఇ ధరణి, రామకృష్ణ, అధికారులు తదితరులు ఉన్నారు.






# భగత్ సింగ్ జీవితం యువతకు ఆదర్శం

**- ప్రజా సంఘాల ఐక్యవేదిక ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భారీ కాగడాల ప్రదర్శన**

ఖమ్మం, మార్చి 23 ప్రజాజ్యోతి : భగత్ సింగ్ జీవితం యువతకు స్ఫూర్తి దాయకం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల 93వ వర్ధంతి సందర్భంగా ప్రజా సంఘాల ఐక్యవేదిక ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య భవనం నుంచి పాత మున్సిపల్ కార్యాలయం వరకు భారీ కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా నాయకులు ఎర్ర శ్రీకాంత్, ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, వృత్తి సంఘాల నాయకులు అంజయ్య, లింగయ్య మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా, దేశం కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధపడి ఉరికంబాన్నే ముద్దాడిన విప్లవ యువకిషోరాలు భగత్‌సింగ్, రాజ్‌గుర్, సుఖదేవ్‌లు, ఆ వీరుల త్యాగానికి నేటికి 93 ఏండ్లు అన్నారు. భిన్న మతాలు గల లౌకిక దేశాన్ని కేంద్ర ప్రభుత్వం "ఒకే దేశం - ఒకే మతం"గా చేయాలాని కుట్ర పన్నుతున్నారని అన్నారు. ఏం మాట్లాడాలో, ఏం తినాలో, ఎలా ఉండాలో ఆంక్షలు విధిస్తూ వారిదే దేశభక్తి అన్నట్టు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. "మతతత్వం వలసపాలన కంటే ప్రమాదం" అని భగత్‌సింగ్ వ్యాఖ్యానించాడు. కానీ భగత్‌సింగ్ ఆశయాలకు విరుద్ధంగా బీజేపీ ఈనాడు సీఏఏ, ఎన్ఆర్‌సీ, ఎన్‌పీఆర్‌లను తీసుకు వచ్చిందన్నారు. ఈ చట్టాలకు వ్యతిరేకంగా ప్రతిఘటిస్తున్న వారందరిని దేశ ద్రోహులుగా చిత్రీకరిస్తూ దాడులు చేస్తోందన్నారు. కేంద్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు వై విక్రం, ఎస్ నవీన్ రెడ్డి, దొంగల తిరుపతిరావు, రమ్య, ఎం.ఏ.జబ్బర్, సుదర్శన్, నాగ సులోచన, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా నాయకులు ఎస్.కె.వి.ఏ. మీరా, వాసిరెడ్డి వరప్రసాద్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సుధాకర్, జిఎంపిఎస్ జిల్లా నాయకులు కోటేశ్వరరావు, ప్రజానాట్య మండలి జిల్లా నాయకులు సదానందం, సంగయ్య, ప్రతాపనేని వెంకటేశ్వరరావు, హరినాయక్, ఎల్లంపల్లి సందీప్ (అమెరికా), డివైఎఫ్ఐ నాయకులు నాగరాజు, కూచిపూడి నరేష్, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఖమ్మం పార్లమెంట్ సీటు మీద వీడుతున్న చిక్కుముడి



**ఖమ్మం ప్రతినిధి మార్చి 23 ప్రజాజ్యోతి :** రెండు రోజులుగా జిల్లా అధ్యక్షులు,శాసనసభ్యుల, PCC సభ్యులు అభిప్రాయాలు తీసుకుంటున్న AICC ఇంచార్జీ జనరల్ దీపదాస్ మున్షీ ఖమ్మం,భద్రాద్రి జిల్లాల అధ్యక్షులు,నలుగురు శాసనసభ్యులు,దాదాపు అందరూ PCC సభ్యులు ఒకే పేరును సూచించినట్లు సమాచారం. డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు సతీమణి నందిని విక్రమార్క పేరును గట్టిగా సూచించిన నాయకులువీరి అభిప్రాయం తో అధిష్టానానికి స్పష్టత వచ్చినట్లు వినికిడి.మెజార్టీ కాంగ్రెస్ నాయకుల అభిప్రాయమే అధిష్టాన నిర్ణయం అని చెప్పిన AICC కార్యదర్శి రోహిత్ చౌదరి. రెండు మూడు రోజుల్లో అధికారికంగా వెలువడునున్న అభ్యర్థి ప్రకటన.

## మతోన్మాదానికి వ్యతిరేకంగా యువత పోరాటమే భగత్ సింగ్ కు నిజమైన నివాళి

### ప్రగతి శీల యువజన సంఘం (పివైఎల్) ఖమ్మం జిల్లా కార్యదర్శి గొర్రెపాటి రమేష్

**తిరుమలాయపాలెం, మార్చి 23, ప్రజాజ్యోతి :** భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 93 వర్ధంతి సభ తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలోజరిగింది. భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గొర్రెపాటి రమేష్ ముఖ్య వక్తలుగా పాల్గొని మాట్లాడుతు హిందూ మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా యువత తిరుగుబాటుకు సిద్ధం కావాలి అని పిలుపునిచ్చారు. ఈ దేశంలో స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం ప్రజలందరూ సమానత్వాపు జీవితం జీవించాలని బ్రిటీష్ వలస పాలనకు వ్యేతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమంలో తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించిన విప్లవ వీరులు కామ్రేడ్ భగత్ సింగ్, రాజ్గురు, సుఖదేవ్, లు అన్నారు. ఉరికొయ్యలను ముద్దాడి ఈ దేశ యువతరానికి ఆదర్శంగా నిలిచారన్నారు. వారి స్ఫూర్తి ఈ దేశానికి అవసరం అని అన్నారు. హిందూ మతోన్మాద ఫాసిస్టు విధానాలకు కార్పొరేటర్లు కు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్,93 వ



వర్ధంతి వారోత్సవాలను జరపుకోవడం అత్యంత ప్రధానమైంది అన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ రైతాంగ వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో మతోన్మాద బిజెపి పార్టీకి ఫాసిస్టు నరేంద్ర మోడికి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పాలేరు డివిజన్ నాయకుడు గొర్రెపాటి వీరస్వామి, ప్రగతిశీల యువజన సంఘం నాయకులు వంగూరి రవి, గొర్రెపాటి భగత్ సింగ్, రమణ, వీరబాబు, శ్రీకాంత్, యాకయ్య, రాంబాబు, వీరయ్య, అశోక్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల అధికారులకు అవగాహన సదస్సు
## నిర్వహించిన అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్

**ఖమ్మం ప్రతినిధి మార్చి 23 ప్రజాజ్యోతి:** లోక్ సభ ఎన్నికలకు సంబంధించిన విధి విధానాల గురించి ప్రభుత్వ అధికారులు, సిబ్బంది అవగాహన కలిగివుండాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. శనివారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అధికారులు, సిబ్బందికి ఎన్నికల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అధికారులందరూ



నిబంధనలను పాటించాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్క అధికారి వారి శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులతో సమావేశం నిర్వహించి, ఎన్నికల నియమావళిని తెలియజేయాలని, ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళి పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సి-విజిల్ యాప్ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. సి-విజిల్ యాప్ ద్వారా చేసిన ఫిర్యాదులు గోప్యంగా ఉంచబడతాయని, ఎన్నికలకు సంబంధించి ఎటువంటి సంఘటనలు జరిగిన ఫోటోలు, వీడియోలతో సహా సి-విజిల్ యాప్ లో అప్లోడ్ చేయవచ్చని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, మాస్టర్ ట్రైనీ కొండపల్లి శ్రీరామ్, అసిస్టెంట్ మాస్టర్ ట్రైనీ మదన్ గోపాల్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి పైన అవగాహన సదస్సు

**ఖమ్మం మార్చి 23 ప్రజా జ్యోతి** ఈ రోజు జిల్లా ప్రధాన ఆసుపత్రి నందు క్షయ నిర్మూలన గురించి జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ వరికుటి సుబ్బారావు గారు అవగాహన



కార్యక్రమాన్ని ఏర్పాటు చెయ్యడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన ఆసుపత్రి సుపెరిండెంట్ డాక్టర్ అనిల్ గారు, డిప్యూటీ సూపింటెండెంట్ డాక్టర్ కిరణ్ గారు , %వీజిఎ% సుపరిండెంట్ డాక్టర్ బాబు రత్నాకర్ గారు, %=మీ=% డాక్టర్ అమర్ గారు ,ART మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జయరామ్ గారు డిప్యూటీ డి. మ్. హెచ్. ఒ డాక్టర్ సైదులు గారు, %చీఎవీ% నుండి నిలోహన గారు హాజరు అయ్యారు. క్షయ నిర్మూలన గురించి జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ వరికుటి సుబ్బారావు గారు క్షయ వ్యాధి లక్షణాలు గురించి వివరించారు. 2 వారాలకు మించి దగ్గు ఉన్న , రాత్రి పూట చమటలు పట్టిన, ఆకలి మందగించటం వంటివి క్షయ వ్యాధి లక్షణాలనీ సూచించారు. పైన తెలిపిన లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రం వద్ద ఉచితంగా తేమడ పరీక్ష చేయించుకోవాలి అన్నారు. టిబి నిర్ధారణ అనంతరం మీకు ఉచితంగా %దీ% మందులు ఆశ కార్యకర్త ద్వారా నేరుగా మీ ఇంటికి పంపించటం జరుగుతుంది అని చెప్పారు మరియు చికిత్స విధానం గురించి అవగాహన కల్పించారు. అంతే కాకుండా పోషకాహార నిమిత్తం ప్రతి నెల రు.500/- క్షయ రోగి యొక్క బ్యాంక్ అకౌంట్స్ లోకి జమ చెయ్యడం జరుగుతుంది అని చెప్పారు. 2025 కల్ల %దీ% నీ నిర్మూలించాలని దీనికి ప్రతి ఒక్కరూ బాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కిన్నెర నర్సింగ్ విద్యార్థులు, పులిపాటి నర్సింగ్ కళాశాల విద్యార్థులు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

### అధికారులు, సిబ్బంది పని వేళలను తప్పనిసరిగా పాటించాలి : అదనపు కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి మార్చి 23 ప్రజా జ్యోతి అధికారులు, సిబ్బంది కార్యాలయ పనివేళలు పాటించాలని, విధుల నిర్వహణ సక్రమంగా నిర్వర్తించాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. శనివారం అదనపు కలెక్టర్, నూతన కలెక్టరేట్ లోని వివిధ శాఖల కార్యాలయాల ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరు రిజిస్టర్లు



పరిశీలించారు. సిబ్బంది గైర్హాజరుకు అధికారుల ముందస్తు అనుమతి పొందాలని, అనుమతి లేనిది గైర్హాజరు అయితే శాఖాపర చర్యలు తీసుకుంటా మని తెలిపారు. కార్యాలయం లోపల, పరిసరాల శుభ్రతను పాటించాలన్నారు. అదనపు కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహమూది, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది వున్నారు.

### విదేశాల్లో చదవాలనుకునే వారికి సువర్ణావకాశం
### గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ అవగాహన సదస్సు

**ఖమ్మం మార్చి 23 ప్రజాజ్యోతి**

ఖమ్మం నగరంలో ఆదివారం హెూటల్ ఎస్ పార్క్ నందు ఉదయం 11:00 గంటల నుండి సాయంకాలం 4:00 వరకు గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ విదేశీ విద్య పై అవగాహన సదస్సు ను నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ బొంగరాల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. విదేశాల్లో చదవాలనుకునే వారికి సువర్ణావకాశం అని, అమెరికా , ఆస్ట్రేలియా , యూకే , కెనడా , ఐర్లాండ్ వంటి దేశాల్లో ఉన్నత విద్య చదవాలని అనుకుంటున్నా విద్యార్థులకు ఐవివై ఓవర్సీస్ ఎడ్యుకేషన్ ఫైయిర్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు . అలాగే ఎడ్యుకేషన్ లోన్లు మరియు స్కాలర్షిప్లు అవకాశాలు అందిపుచ్చుకోవచ్చని తెలిపారు . మరిన్ని వివరాలకు మరియు ఉచిత రిజిస్ట్రేషన్ కొరకు ఈ క్రింది నెంబర్ 7055727272 సంప్రదించాలని పేర్కొన్నారు .

## ఉద్యమ స్ఫూర్తి ప్రధాత భగత్ సింగ్.
### యువతరానికి మార్గదర్శి : బాగం



ఖమ్మం మార్చి 23 ప్రజా జ్యోతి. నూనూగు మీసాల ప్రాయంలో ఉరి తాడును ముద్దాడిన భగత్ సింగ్ ఉద్యమ స్ఫూర్తి ప్రధాత అని సిపిఐ జాతీయ -సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. తొమ్మిదేళ్ల స్వాతంత్ర్య పోరాటంతోనే శతాబ్దాల కీర్తిని సొంతం చేసుకున్న భగత్ సింగ్ అప్పటికీ, ఇప్పటికీ ఎప్పటికైనా మరువలేని మహెూన్నత ఉద్యమనేత అన్నారు. భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్లో ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్సింగ్, రాజగురు, సుఖ్ దేవ్ ల చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా -నివాళులర్పించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ 14 ఏళ్ల ప్రాయంలో స్వాతంత్ర్య ఉద్యమంలో అడుగుపెట్టిన భగత్ సింగ్ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించారన్నారు. యుక్త వయస్సులోనే ఆయన ఇచ్చిన సందేశం స్వాతంత్ర్య ఉద్యమానికి కొత్త ఊపును, రూపును తీసుకొచ్చిందన్నారు. సహాయ నిరాకరణోద్యమాన్ని గాంధీజీ నిలుపుదల చేయడాన్ని అప్పుడే భగత్ సింగ్ నిరసించారని సైమన్ కమిషన్కు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలో లాలాలజపతిరాయ్ పై దాడిని నిరసిస్తూ బ్రిటిష్ పార్లమెంటుపై బాంబులు వేయాలని నిర్ణయించుకున్నారన్నారు. నవజీవన్ భారత్ సభ అనే ఒక మిలిటెంట్ సంఘాన్ని స్థాపించి యువత స్వాతంత్ర్య ఉద్యమం వైపు నడిచేలా -ఆకర్షించారన్నారు. ఇప్పుడు సమాజంలోని కొన్ని వికృత రూపాలను ఆనాడే భగత్ సింగ్ ప్రజలకు తెలియజేప్పారన్నారు. కుల, మతాలు -సంపన్నుల సృష్టేనన్న భగత్ సింగ్ కుల, మతాలకు అతీతంగా సమసమాజ నిర్మాణం సాగించాలని పిలుపునిచ్చారు. కొద్ది నిమిషాల్లో తమ ప్రాణాలు పోతున్నాయని తెలిసినా అత్యంత ధైర్యంగా దేశభక్తిని వెల్లడించిన భగత్సింగ్ 23 ఏళ్ల చిరుప్రాయంలోనే ఉరి తాడును ముద్దాడరన్నారు. ప్రస్తుతం కులోన్మాదం, ఆర్థిక ఉన్మాదం ఈ దేశాన్ని పట్టిపీడిస్తున్నాయన్నారు. కుల ఉన్మాదాన్ని రెచ్చగొట్టడం ద్వారా లేదంటే రిటైల్, టోకుగా కొనుగోలు చేసి అధికారాన్ని చేపట్టాలని కొన్ని రాజకీయ పార్టీలు చూస్తున్నాయని దీనికి వ్యతిరేకంగా యువత ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి. ఎస్ కె జానిమియా,శింగు నర్సింహారావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, రావి -శివరామకృష్ణ. మేకల శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, ప్రజా సంఘాల బాధ్యులు గాదె లక్ష్మీ నారాయణ, పోటు పూర్ణచంద్రరావు, మద్దోజు శ్రావణ్, ఉపేందర్, శ్రీనాథ్రి, మహేష్, చందులాల్ నాగులమీరా, వంశీ,పాల్గొన్నారు.

## రాయల నాగేశ్వరావుకు శుభాకాంక్షలు

**ముదిగొండ మార్చి 23(ప్రజా జ్యోతి)**



రాష్ట్ర గిడ్డింగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావును మండలపరిధిలో మల్లన్నపాలెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ఖమ్మం తన నివాసంలో కలిసి పూల బొకే ఇచ్చి అభినందించి,శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ మాజి సర్పంచ్ కోలేటి నాగేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు,సోషల్ మీడియా కన్వీనర్ చిలకల రామకృష్ణ,గ్రామ మాజి ఉపసర్పంచ్ ఎస్కె రహీం తుల్లా,నాయకులు నంద్యాల నరసింహారావు,చిర్రా లింగయ్య, కోలేటి జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్య యవ్వన తేజం భగత్ సింగ్

**సిపిఐ(ఎం) మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం**



**ముదిగొండ మార్చి 23(ప్రజా జ్యోతి)** అంతరాలు లేని సమాజం కోసం,బ్రిటీష్ వలస పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించి ఆత్మబలిదానం చేసిన స్వతంత్ర సమరయోధులు,దేశభక్తులు నిత్య యవ్వన తేజం,నిరంతర విప్లవస్ఫూర్తి ప్రదాతలు భగత్ సింగ్,రాజ్ గురు,సుఖదేవ్ లని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి బట్ట పురుషోత్తం అన్నారు.దేశ స్వతంత్రం కోసం ఉద్యమించి అమరులైన భగత్ సింగ్,రాజ్ గురు,సుఖదేవ్ లా 93వ వర్ధంతి ముదిగొండ మచ్చా వీరయ్య భవనంలో శనివారం జరిగింది.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ జీవితం పలువురికి ఆదర్శప్రాయమన్నారు.భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవ్ లు దేశం కోసం చేసిన సేవలు అజరామరమన్నారు.భగత్ సింగ్ స్ఫూర్తితో యువత,విద్య,ఉపాధి అవకాశాల కోసం నేటి పాలకులు చేస్తున్న దోపిడీపై పోరాడాలన్నారు.. ఆఅమరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలన్నారు.అనంతరం భగత్ సింగ్ చిత్రపటానికి పుష్పగుచ్చాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో వైస్ఎంపిపి మంకెన దామోదర్,సిపిఐ(ఎం) మండల నాయకులు మందరపు వెంకన్న,పద్మ,కందుల భాస్కంరావు,ఇరుకు నాగేశ్వరరావు,బట్టు రాజు వేల్పుల భద్రయ్య,రేఖ వీరబాబు,ఎంకె రాజు, వేల్పుల లక్ష్మణ్,ఇరుకు ఉప్పలి,శ్రీను,మీరా, రుద్రగాని ఆంజనేయులు,పుచ్చకాయల లక్ష్మయ్య నెమలి సైదులుతోపాటు,పార్టీ కార్యకర్తలు, అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న గౌసుద్దీన్



కారేపల్లి, మార్చి 23, ప్రజా జ్యోతి : శనివారం పట్టభద్రుల ఎన్నికల సన్నాహక సమావేశం జనగామ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో లో నిర్వహించారు .ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి హాజరయ్యారు.ఈ సమావేశంలో కారేపల్లి మండలానికి చెందిన పదవ వార్డ్ మాజీ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్, మైనార్టీ సెల్ నాయకులు ఎస్కె గౌసుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పల్లా రాజేశ్వర్ రెడ్డి కి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో వైరా నియోజకవర్గం కు చెందిన ఐదు మండలాల మీడియా కోఆర్డినేటర్లు అజ్మీరా నరసింహా(రైలు) భూక్యా నరసింహా, ధారావత్ వికాస్,బానోత్ రాజేష్,దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడుదాం

## పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి

**కారేపల్లి, మార్చి23, ప్రజాజ్యోతి:** భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడుదాం అని పివై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ వి రాకేష్ పిలుపునిచ్చారు. భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా శనివారం కారేపల్లి మండల కేంద్రంలో భగత్ సింగ్ ,రాజ్ గురు ,సుఖదేవ్ చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ23 ఏళ్ళ వయసులో దేశం కోసం నిండు ప్రాణాలను అర్పించిన భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ్ దేవ్ ల పోరాట స్ఫూర్తితో విద్యా కాషాయీకరణకు వ్యతిరేకంగా, ఉద్యోగ ఉపాధి అవకాశాలకై విద్యార్థి, యువకులు పోరాడాలని పిలుపునిచ్చారు.



# ఎండలు తట్టుకోలేక కొన్న ఏసీ దొంగల పాలు

## మా ఏసీ దొరికేది ఎప్పుడు?మేము చల్లబడేది ఎప్పుడు?

## బెంబేలెత్తిపోతున్న మండల వాసులు

**బోనకల్, మార్చి23, ప్రజాజ్యోతి :** ఎండాకాలం వచ్చేసింది పగటిపూట ఎండలతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఎండవేడికి తట్టుకోలేక ప్రజలు కూలర్లు, ఏసీలు కి అలవాటు పడ్డారు. కొంతమంది ఆర్థిక భారంతో ఫ్యాన్ తో సరిపెట్టుకుంటున్నారు.ఇది ఇలా ఉంటే....మండల కేంద్రంలో ఓ కుటుంబం ఈ మధ్యకాలంలో ఆంధ్రా నుండి వచ్చి ఇక్కడ స్థిరపడ్డారు వారు సామాన్లు సర్దుకునే క్రమంలో అక్కడి నుంచి తెచ్చుకున్న ఏసి మారిన కొత్త ఇంటికి బిగిద్దామని అనుకోని వరండాలో పెట్టారు ఇదే అదునుగా భావించిన దొంగలు ఏసీని కాస్త మాయం చేశారు.దీంతో బాధితుడు లబోదిబోమంటూ స్థానిక పోలీసులను ఆశ్రయించాడు. ఎండాకాలంలో ఏసీ వేసుకొని కొంచెం చల్లబడదామంటే దొంగలు కాస్త ఉన్న కాస్త ఏసీ నీ దొంగిలించడంతో చేసేదేమీ లేక ఆర్థిక భారంతో మరో ఏసీ కొనలేక ఉక్కపోతలో ఉడికిపోతున్నట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు.మా ఏసీ దొరికేది ఎప్పుడు మేము చల్లగా పవళించేది ఎప్పుడు అని బాధిత కుటుంబం బాధపడుతూ ఉన్నారు.మండల కేంద్రంలో ఈ మధ్యకాలంలో దొంగలు బెడద ఎక్కువగా ఉందని కాస్త రాత్రి సమయంలో ఏదైనా వస్తువు బయట పెట్టాలంటే భయమేస్తుందని స్థానికులు చర్చించుకుంటున్నారు.



# భగత్ సింగ్ స్ఫూర్తితో నిరుద్యోగ సమస్యలపై యువత పోరాటాలు చేయాలి

## సిపిఎం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాస్



**తిరుమలాయపాలెం, మార్చి 23, ప్రజాజ్యోతి :** భగత్ సింగ్ స్ఫూర్తితో నిరుద్యోగ సమస్యలపై పోరాటాలకు యువత సిద్ధం కావాలని ప్రజా సంఘాల జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాస్ పేర్కొన్నారు భగత్ సింగ్ సుఖదేవ్ రాజు గురుల ఆశయ సాధన కోసం పోరాడుదాం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎర్ర శ్రీనివాస్ పిలుపు తిరుమలాయపాలెం మండల కేంద్రంలో డివైఎఫ్ఐ వ్యవసాయ కార్మిక సంఘం, ఎస్ఎఫ్ఐ, కెవిపిఎస్ ఆధ్వర్యంలో భగత్సింగ్ 93వ వర్ధంతి తిరుమలాయపాలెం మండల కేంద్రంలో కామ్రేడ్ గజ్జల వెంకటయ్య భవనంలో జరిగింది. ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు, కొమ్ము శ్రీనివాసరావు పూలమాలేసి నివాళు లర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ ఆనాడు బ్రిటిష్ సామ్రాజ్యవాదం వ్యతిరేకంగా దేశ స్వతంత్రం కోసం సమసమాజ స్థాపన కోసం భగత్ సింగ్ రాజగురు సుఖదేవ్ ఇంకా అనేక మంది విప్లవకారులు పోరాడాలని ఇంక్య ల్యాబ్ జిందాబాద్ విప్లవం వర్ధిల్లాలంటూ పార్లమెంటు ద్వారా తమ నినాదాన్ని ప్రజలందరికి తెలియజేయడం కోసం బ్రిటిష్ సామ్రాజవాదులు అమలు చేస్తున్న కార్మిక చట్టాలను విప్లవ నాయకుల పై దాడులను ప్రజావేదిక చట్టాలను నిరసిస్తూ పార్లమెంటులో పొగ బాంబు వేసి కరపత్రాలు ద్వారా దేశ ప్రజలకు తెలియజేసిన వ్యక్తి సర్దార్ భగత్ సింగ్ సర్దార్ భగత్ సింగ్ విద్యార్థి దశ నుండి అభ్యుదయ భావాలవైపు సోషలిజం భావాల వైపు నవ జవాన్ యోజన సంఘాన్ని ఏర్పాటు చేసి సోషలిస్టు రిపబ్లిక్ సంస్థ ఏర్పాటు చేసి అనేక ఉద్యమాలను నిర్వహించాడు భగత్ సింగ్, మార్క్స్, లెనిన్ జీవిత చరిత్రలను అధ్యయనం చేసి భారతదేశానికి అప్లై చేసి పోరాడిన మొదటి మార్క్సిస్టులలో ఒక వ్యక్తి భగత్ సింగ్. భగత్ సింగ్ కు మార్చి 23 1931న బ్రిటిష్ సామ్రాజ్యవాదులు ఉరిశిక్ష వేశారు ఉరిశిక్ష వేస్తూ ముందు భగత్ సింగ్ అన్న మాటలు నా మరణం చూసి ఈ దేశంలో అనేకమంది యువతరం బ్రిటిష్ సామ్రాజవాదులకు వ్యతిరేకంగా పోరాడుతారని ఆయన చనిపోతూ కూడా చివరి కోరికను లేనేను గ్రంధాన్ని పూర్తిగా చదివి తర్వాత నాకు ఉరివేయండి అని చెప్పిన గొప్ప వ్యక్తి భగత్ సింగ్ ఉరితాడును సైతం ముద్దాడి ఇంకిలాబ్ జిందాబాద్ అంటూ నినదించి మరణించిన వ్యక్తి సర్దార్ భగత్ సింగ్ ఏ ఆశయ సాధన కోసమైతే తన ప్రాణాలను అర్పించాడో ఆ ఆశయాలు స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు అవుతున్న ఇంకా నెరవేరలేదు ప్రతివాడికి తినటానికి తిండి ఉండటానికి ఇల్లు కట్టుకోవడానికి భట్ట చేయటానికి పని కల్పించిన నాడే నిజమైన స్వాతంత్రమని నేడు పాలకులు కార్పొరేట్ మతోన్మాద శక్తులకు ఊడిగం చేస్తూ పాలన కొనసాగిస్తున్నారు ఈ దుర్మార్గ పాలను వ్యతిరేకంగా పోరాడాలని భగత్ సింగ్ ఆశయ సాధన కోసం ముందుకు సాగాలని ప్రతి యువతరం ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు ఈ యొక్క కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు దాసరి మహేందర్, సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, వెంకటేష్, కొమ్ము నాగేశ్వరరావు, తుళ్లూరు నాగేశ్వరరావు, నేర్సుల వెంకటేష్, దాసరి కళ్యాణ్, కె రాజేష్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా జీవిద్దాం.ఘర్షనలకు అవకాశం లేకుండా చేద్దాం

**- అధికారులునిష్పక్షపాతంగా ధర్యాప్తు జరపాలి - జిల్లా బీఆర్ఎస్ నాయకులు మళ్లీడి వెంకన్న**



**కూసుమంచి మార్చి23 ప్రజా జ్యోతి**

గ్రామంలో ప్రజలు ప్రశాంత వాతావరణం జీవించాలని, మనస్పర్థలు లేకుండా , చిన్న చిన్న వాటికే ఘర్షనలకు పాల్పడకుండా, ఏమైనా సమస్యలు ఉంటే శాంతి యుతంగా పరిష్కరించుకొందామని ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మళ్లీడి వెంకన్న విన్నవించారు..శనివారం చేగొమ్మ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాలనుండి రాజకీయాలలో ఉన్నానని, రాజకీయాలలో అభిప్రాయ భేదాలు, విభిన్న పార్టీలు సహజంగా గ్రామాలలో ఉంటాయని అన్నారు.నేనే గ్రామంలో పీర్ల సావిడి ఆక్రమించుకొన్నట్లు, బస్టాండ్ కూలగొట్టినట్లు, స్మశాన వాటిక భూమిని కబ్జా చేసినట్లు,గ్రామ పంచాయితీ బోరును ఆక్రమించుకొని స్వంత వ్యవసాయానికి వాడుకొంటున్నట్లు నా ప్రత్యర్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని, అంతా అభూతకల్పనేనని,రాజకీయ దురుద్దేశంతో చేస్తున్న బోగస్ ప్రచారమని వీటిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. సమిష్టి నిర్ణయంతో చేగొమ్మ,ఎర్రగడ్డ రోడ్డు విస్తరణ వెడల్పు లో స్థానిక బస్టాండ్ ను తొలగించామని,,అదే విధంగా పీర్ల సావిడి కూడా ఆనాడు అందరి ఆమోదంతోనే తీసివేయటం జరిగిందని అన్నారు. అదే విధంగా చెరువులో దాదాపు పది, పదిహేను మంది రైతులు బోరు బావులు వేసుకొని, తమ వ్యవసాయ భూములకు వాడుకొంటున్నారని, దానిలో భాగంగా పక్కనే ఉన్న నేను కూడా బోరు వేయించి, నీటిని వాడుకొంటున్నానని చెప్పారు. గ్రామ పంచాయితీ బోరు, మోటారు కాదని వివరించారు. స్మశాన వాటిక భూమి ఆక్రమించుకొన్నట్లు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని, ఈ విషయం పై గతంలోనే పిర్యాదులు చేయగా జిల్లా రెవిన్యూ అధికారులు వచ్చి సర్వే చేసి ప్రభుత్వం భూమి లేదని నిర్ధారణ చేయటంతోనే ఫెన్సింగ్ వేశానని అన్నారు. స్మశాన వాటిక భూముల గుండా పై రైతులు వెళ్లేందుకు దారి ఉండగా నేనే నా స్వంత భూమిలో రెండు గజాలు జరిపి పై రైతుల సమక్షంలో దారి ఏర్పాటు చేసుకొన్నామని అన్నారు. నా ఇంటి పక్కన ఉన్న స్థలంలో గోడ నిర్మించుకోగా అధికారులు నాకు నోటీసులు ఇవ్వకుండా,నన్ను పిలువ కుండా ఈ నెల 15,21 వ తేదీన రెండు లక్షల రూ. విలువ చేసే గోడను కూల్చటం ఏమిటని ప్రశ్నించారు. నాపై వస్తున్న ఆరోపణలపై భూమికి సంబంధించి ఇంటి స్థలం గోడకు సంబంధించి కోర్టు నుండి స్టేలు తెచ్చిన అవేమీ లెక్క చేయకుండా భూమి సర్వే చేయడం గోడగొల్చటం జరిగిందని నన్నే కాకుండా కోర్టు ధిక్కరణ పనులు కూడా చేస్తున్నారని అన్నారు .అదే విదంగా గ్రామస్తులు పదుల సంఖ్యలో గ్రామ చెరువులో వేసుకొన్నా,బోరు బావుల జోలికి వెళ్లకుండా కేవలం నన్ను ఒక్కడినే భాద్యులుగా భావించి, నా పై కక్ష కట్టి నా బోరు బావిలో మోటార్ , పైపులు తొలగించటం ఏమిటని, ఇది అన్యాయమని ప్రశ్నించారు. అదే విధంగా స్మశాన వాటిక భూమిని చాలా మంది ఆక్రమించుకొని అనేక ఇళ్లు నిర్మించుకొని అనేక సం. నుండి జీవిస్తున్నారని , కొద్ది మంది భూములు ఆక్రమించుకొని సేద్యం చేసుకుంటున్నారనిఅన్నారు. వారందరిని వదిలి వేసి రాజకీయ కక్షతో నా స్వంత భూమిలో ప్రభుత్వం భూమి ఉందని మాటి, మాటికీ బెధిరించడం ఏమిటని దుయ్యబట్టారు.చెరువులో మిషన్ కాకతీయ క్రింద చేగొమ్మ, ఎర్రగడ్డ రోడ్డుకు, కొద్ది మంది ఇండ్లలో అవసరాలకు మట్టిని (మొరం ) తరలించారని, వాటన్నింటిని మరిచిపోయి నన్ను ఒకడినే నిందించటం ఎంత వరకు సబబు అని అన్నారు. ఈ గ్రామంలో పూర్వనుండి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న అనేక మంది నాయకులకు వాస్తవాలు తెలుసని,ఈ మధ్య కాలంలో అవకాశం వాదంతో చేరిన కొద్ది మంది కాంగ్రెస్ నాయకులు అతి ఉత్సాహం చూపి అధికారులను, పై స్థాయి నాయకులకు , ప్రజాప్రతినిధులకు వాస్తవాలను వక్రీకరించి, వారిని తప్పుదోవ పట్టించి,రాజకీయ ఘర్షణలు సృష్టించాలని, తద్వారా ప్రయోజనం పొందాలని కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని, వారు వాస్తవాలు తెలుకోవాలని విన్నవించారు. ఒక వేళ మీ విచారణలో నా పై ప్రత్యార్థులు చేస్తున్న ఆరోపణలు నిజమని నిరూపిస్తే నేను సరిదిద్దుకోవడానికి సిద్ధంగా ఉన్నానని,20 సం. నుండి ప్రశాంతంగా ఉన్న గ్రామాన్ని కలుషితం చేయవద్దని హితవు పలికారు. ఈ సమావేశంలో అంబాల వెంకటేశ్వర్లు, వీరస్వామి, సుడిగాలి రమేష్, మద్దినేని వీరభద్రయ్య, మద్దినేని వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# మధిరలో పోలీసుల పనితీరు భేష్

**- చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై సంధ్య - మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన సీఐ మధు**

**మధిర మార్చి 22 ప్రజాజ్యోతి**



వరుస దొంగతనాలు చేస్తూ ప్రజలను బెంబేలెత్తిస్తున్న ఇద్దరు దొంగలను అతి చాకి చాక్యంగా పట్టుకొని రిమాండ్ చేసిన సంఘటన మధిర పట్టణంలో చోటుచేసుకుంది సిఐ మధు తెలిపిన వివరాల ప్రకారం ఇటీవల రాత్రి అంబేద్కర్ సెంటర్, మదిర నందు ప్రబంజన్ మెడికల్ షాప్ నందు గుర్తు తెలియని దొంగలు మెడికల్ షాప్ తాళం పగులకొట్టి లోనికి వెళ్ళి కౌంటర్ తాళం పగులకొట్టి కౌంటర్ లో ఉన్న 20వేల రూపాయలు దొంగిలించుకొని పోయినారని రామల పుల్లారావు అనే వ్యక్తి పిర్యాదు మేరకు %జతీ. చీశీ. 40/2024 ఖ/o 457, 380 Iూజ% క్రింద కేసు నమోదు చేశారు దర్యాప్తు లో బాగంగా శనివారం ఉదయం సమయంలో పట్టణ ఎస్ఐ సంధ్య తన సిబ్బంది తో నందిగామ క్రాస్ రోడ్, మదిర వద్ద వాహనముల తనిఖీ చేయుచుండగా ఇద్దరు వ్యక్తులు ఒక మోటారు సైకిల్ పై వస్తూ పోలీసు వారిని చూసి వెనుకకు త్రిప్పి పారిపోవుచుండగా పోలీసు వారు వారిని పట్టుకొని విచారించగా విజయవాడ సత్యనారాయణపురం పోలీసు స్టేషన్ 5వ టౌన్ పరిధి లో దుర్గపురం గ్రామం నందు సుమారు రెండు వారాల క్రితం ఇట్టి మోటారుసైకిల్ ను దొంగిలించి తెచ్చినామని, ఇట్టి బండి నందిగామలో అమ్ముటకు వెల్లుచున్నామని వారు ఒప్పుకున్నారు మరియు ఈనెల 14వ తేదీన రాత్రి సుమారు వంటి గంట సమయములో అంబేడ్కర్ సెంటర్ లో ప్రభంజన్ మెడికల్ షాప్ తాళం పగులకొట్టి 30 వేల రూపాయలు దొంగిలించి బంజారా కాలనీ ప్రాంతానికి చెందిన ఎస్కే జహంగీర్ పోకల ప్రవీణ్ ఎస్సీ కాలనీ, మదిర అనువారు చెరో 15 వేల రూపాయలు పంచుకొని, ఏ వన్ 4వేల రూపాయలు, ఎటు 35 వేల రూపాయలు, ఖర్చు చేసుకొనగా జహంగీర్ నుండి 11 వేల రూపాయలు రూపాయలు, మరియు ప్రవీణ్ వద్ద నుండి 11,500 రూపాయలు 22,500 రూపాయలను మరియు ఒక మోటారు సైకిల్ ను వారివద్ద నుండి స్వాధీన పరుచుకొని వారిని రిమాండ్ కు తరలించినట్లు వారు తెలిపారు ఈ సందర్భంగా దొంగలను చాకచక్యంగా పట్టుకొని ప్రతిభ కనబరిచిన ఎస్ఐ సంధ్య మరియు పోలీస్ సిబ్బందిని పోలీసులు ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు అలాగే ప్రజలు తమ ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని దొంగల భారీ నుండి తగు జాగ్రత్తలు వహించాలని ఎవరైనా అనుమానితులు కనబడితే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు అలాగే మధిర ప్రాంతంలో ప్రతినిత్యం పోలీస్ పహారా గస్తీ ఉంటుందని పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా వారు తెలిపారు

## నేడు శ్రీవేంకటేశ్వరస్వామి కళ్యాణం



**కారేపల్లి,మార్చి 21, ప్రజాజ్యోతి:**

దేవాదాయశాఖ ఆధ్వర్యంలోని సింగరేణి మండల కేంద్రమైనా కారేపల్లిలోని సంత శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో నేడు ఆదివారం స్వామి వారి కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ చేర్మెన్ అడ్డగోడ ఐలయ్య, నిర్వాహణాధికారులు తెలిపారు.24వ తేదిన వేదపండితుల సమక్షంలో ఉదయం విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనము, ఋత్విగ్వర ణము, రక్షాబంధనపూజ,ద్వారతోరణపూజ, అరగింపు, తీర్థప్రసాద వినియోగము జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్నం స్వామివారి కళ్యాణ వేడుక నిర్వహిస్తామన్నారు.సాయంత్రం శ్రీలక్ష్మిపద్మా వతి సహిత వేంకటేశ్వరస్వామివార్ల ఊరేగింపు కనులపండువగా జరగబోతుందని భక్తులు అధికసంఖ్యలో హాజరుకావాలని కోరారు.

## రాయల నాగేశ్వరరావును సన్మానించిన ఎర్రగడ్డ తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కూసుమంచి మార్చి 23 ప్రజాజ్యోతి**



రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పోరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ను శనివారం కూసుమంచి మండల పరిధి లోని ఎర్రగడ్డ తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు జర్పుల శ్రీనివాస్, బానోత్ రాములు, బానోత్ బుచా , బోడ మల్సూర్, బానోత్ రెడ్డి, జర్పుల బీమా, బోడా. రంగ, బోడా. శ్రీకాంత్, బానోత్ బాలాజీ, బానోత్ మంగ్య, భానోత్ రవి, బోడ వంశీ, బానోత్ పాండు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం పూల బొకేతో సత్కరించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ నిబద్ధత తో ప్రజాసేవకు అంకితమైన అహర్నిశలు కృషి చేస్తున్న రాయల నాగేశ్వరరావుకు ఈ పదవి దక్కటం హర్షనీయమని అన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌ను కలసిన మేదరి టోనీ

**కారేపల్లి,మార్చి 23, ప్రజాజ్యోతి:**

ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగరి ప్రీతం పుట్టినరోజు వేడుకలు శనివారం హైదరాబాదులో ఘనంగా జరిగాయి. ఈ పుట్టినరోజు వేడుకలకు కారేపల్లి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేదరి టోనీ,జిల్లా ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బొడ్డు బొందయ్యతో కలిసి వారి నివాసంలో శాలువ కప్పి,కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని దీవించారు.ఈ పుట్టినరోజు వేడుకల్లో యువ నాయకులు నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## తాటి బెల్లం టీ స్టాల్, తాటి బెల్లం ఐస్ క్రీమ్‌ని ప్రారంభించిన మంత్రి తుమ్మల

**ఖమ్మం, మార్చి 23 ప్రజా జ్యోతి :**



ఖమ్మం నగరంలోని ఖానాపురం ఈ సందర్భంగా హోటల్ నిర్వాహకులు మాట్లాడుతూ... కల్తీలేని ఆహారమే లక్ష్యంగా ఏర్పరచుకొని ఖమ్మం ప్రజలకి ఉన్నతమైన సేవలు అందిస్తూ శనివారం మన ఖమ్మంలో ప్రారంభమైన తాటి బెల్లం, కాఫీ, ఐస్ క్రీమ్స్, మరియు హల్వా మిల్లెట్ రెస్టారెంట్ ఖమ్మంలో ఎక్కడ లేనటువంటి విధంగా కల్తీ లేకుండా రాగి పాత్రలో వండుకుంటూ మంచి నార్మల్ టిఫిన్ అన్ని కూడా కల్తీ లేకుండా లభించును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓనర్ ఉపేందర్, శ్రీ వెంకటేశ్వర గార్డెన్స్ ఎస్టేట్ నిర్వాహకులు పొట్ట చంద్రశేఖర రావు, యుఎఫ్ఓ వారు హోటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమం

**తల్లాడ, మార్చి 23 (ప్రజాజ్యోతి న్యూస్):**



తల్లాడ మండలంలోని ఐసిడిఎస్ అన్నారుగూడెం సెక్టర్ పరిధిలోని మల్లవరం గ్రామపంచాయతీలో పోషణపక్షం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ కృష్ణకుమారి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చిలో 15 రోజులు పాటు ఈ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీల ఆరోగ్యం, చిన్న పిల్లల ఆహారం, పోషకాహారంపై అవగాహన కల్పించారు. అనంతరం సీమంతాలు, అన్న ప్రాశనలు, అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ మహబూబ్ అలీ, సూపర్వైజర్ హబీబున్నీశా భేగం, అంగన్వాడి టీచర్లు, పాల్గొన్నారు.

## 27న కుర్నవల్లిలో ఆంజనేయ స్వామి, బొడ్రాళ్ళ ప్రతిష్టా మహోత్సవాలు

**తల్లాడ, మార్చి 23 (ప్రజాజ్యోతి న్యూస్):**



తల్లాడ మండలంలోని కుర్నవల్లి గ్రామంలో వేంచేసి ఉన్న స్వయంభు శ్రీశ్రీశ్రీ వేంకటచలపతి స్వామి వారి దేవాలయంలో ఆంజనేయస్వామి ప్రతిష్ట, శ్రీ అభయాంజనేయ స్వామి, విగ్నేశ్వర స్వామివార్ల నాభిశిలలు (బొడ్రాళ్ల) ప్రతిష్ట మహోత్సవాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ బొడ్రాళ్ల ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా 25వ తేదీ నుండి ఆలయంలో పూజారుల ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 27న ఉదయం 9 గంటల 45 నిమిషాలకు వేలాదిమంది భక్తుల నడుమ బొడ్రాళ్ల ప్రతిష్ట మహోత్సవం వైభవంగా జరుగుతోందని అన్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం, తీర్థ ప్రసాదములు సేకరణ ఉంటుందని అన్నారు. ఈ ప్రతిష్ట మహోత్సవంలో భక్తులందరూ పాల్గొని విజయవంతం చేసి స్వామివారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

## బదిలీపై వెళుతున్న జె.వి.ఆర్ మైన్ ప్రోజెక్ట్ ఆఫీసర్ కు సత్కారం



**సత్తుపల్లి, మార్చి 24:(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్ట్ మైన్ ప్రోజెక్ట్ ఆఫీసర్ గా విధులు నిర్వర్తించి సాధారణ బదిలీపై కొత్తగూడెం సింగరేణి కార్పొరేట్ కు బదిలీ అయిన వెంకటాచారికి జే.వి.ఆర్ మైన్ సెక్యూరిటీ సిబ్బంది స్థానిక గెస్ట్ హౌస్ లో ఘన సత్కారం ఏర్పాటు చేశారు. నూతన జె.వి.ఆర్ మైన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహ్లద్, కిష్టారం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వి నరసింహారావు, ఎస్.ఓ.యం పి.నరసింహారావు సమక్షంలో సెక్యూరిటీ సీనియర్ ఇన్స్పెక్టర్ అజాముద్దీన్ తన సిబ్బందితో వెంకటాచారిని శాలువాతో సత్కరించి జ్ఞాపక అందజేశారు. ఈ సందర్భంగా కార్మికుల పట్ల ప్రవర్తన తీరు, కార్మికుల మౌలిక సదుపాయాలు, బొగ్గు వెలికితీతలో ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటాచారి కనపర్చిన ఉన్నతమైన తీరును సిబ్బంది కొనియాడారు. ఈ కార్యక్రమంలో జమేదార్ శ్రీనివాసరావు, మల్లేష్, సెక్యూరిటీ సిబ్బంది రవీందర్ రెడ్డి, కె.వి.వి సత్యనారాయణ, జోసెఫ్, కనకయ్య, సుధాకర్, పెరుగు రాంబాబు, కుమార్ ప్రైవేట్ సూపర్వైజర్లు గుర్రం రామకృష్ణ, కొక్కెర గడ్డ నగేష్, పాలకుర్తి సుందర్ రావు ప్రభుత్వ ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి మార్చి 23 ప్రజాజ్యోతి:**

పదో తరగతి పరీక్షల నిర్వహణ జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ శనివారం క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్థానిక నిర్మల్ హృదయ్ హైస్కూల్ లో ఏర్పాటుచేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, పరీక్షా సరళిని పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో వైద్య శిబిరం, త్రాగునీరు, కనీస మౌళిక సదుపాయాల ఏర్పాట్లను పరిశీలించారు. ఎండల దృష్ట్యా వైద్య శిబిరం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఎక్కడ పొరపాట్లకు తావివ్వకుండా నిబంధనల మేరకు పరీక్షల నిర్వహణ చేయాలన్నారు. పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణా పోలీస్ ఎస్కార్ట్ తో చేయాలన్నారు. మొబైల్ ఫోన్లు కేంద్రంలోకి అనుమతించవద్దని, విద్యార్థులతోపాటు, సిబ్బందిని ఫ్రిస్కింగ్ చేపట్టి, తనిఖీ తర్వాతనే అనుమతించాలని ఆయన తెలిపారు. భద్రతా సిబ్బంది



అప్రమత్తంగా వుంటూ, అన్ని భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ బి. శ్రీదేవి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, అధికారులు తదితరులు ఉన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**చింతకాని,మార్చి 23 ప్రజాజ్యోతి** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక శాఖ విద్యుత్ ప్రణాళికా శాఖ మాత్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి సిఫారసు మేరకు మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన 8 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన చెక్కులను మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు శనివారం నాడు అందజేసినారు చెక్కులు అందుకున్న వారిలో కంభం సునీత కు 24000 వేల రూపాయలు సూరబోయిన వినాయకు 35 వేల మార్క పూడి నవ్యకు 55000 వేలు బైరు పర్వతాలకు 35 వేల రూపాయలు కంభం మాధవకు 19,000 వేల రూపాయలు దేవర అచ్చమ్మకు 17వేల రూపాయలు కామిశెట్టి శివరామకృష్ణ కు 30 వేల రూపాయలు చెక్కులను అందుకున్నారు ఈ కార్యక్రమంలో8 నాగేశ్వరరావు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ సర్పంచ్ కంభం వీరభద్రం మండల కాంగ్రెస్



నాయకులు ఆలస్యం బసవయ్య కాంగ్రెస్ నాయకులు ముత్తినేని వెంకటేశ్వరరావు కంభం నాగేశ్వరరావు కంభం నాగయ్య వెచ్చ మంగయ్య తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా లబ్ధిదారులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారికి కృతజ్ఞతలు తెలియజేసినారు

# జిల్లా కలెక్టర్‌ను సత్కరించిన రైతులు

**ఖమ్మం మార్చి 23 ప్రజా జ్యోతి**

శ్రీ శ్రీ సర్కిల్ వద్ద 504 సర్వే నెంబర్ లో గల 3.10 ఎకరాల భూమి 1966 సంవత్సరం లో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం పేరున ఉండగా, అట్టి భూమి అన్యాక్రాంతం అయినది. అట్టి దానిని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ప్రత్యేక చొరవతో సర్వే, రికార్డుల పరిశీలన చేయించి, తిరిగి ఆంజనేయ స్వామి పేరున చేయడం జరిగింది. దీనికి కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలుపుతూ, టేకులపల్లి గ్రామ రైతులు శనివారం నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ ను సన్మానించారు. ఈ సందర్భంగా పొదిళ్ల పెద్ద పాపారావు, పొదిళ్ల నర్సింహారావు, దురిశెట్టి వెంకన్న, ధనియాకుల నాగేశ్వరరావు, పెద్ది నాగులు, చింతల ఉపేందర్, పొదిళ్ల బిక్షం తదితరులు వున్నారు.



## కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా యువత తిరుగుబాటుకు సిద్ధం కావాలి

### భారత కార్మిక సంఘాల సమైక్య ఐ ఎఫ్ టి యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ వెంకన్న

**కూసుమంచి మార్చి23 ప్రజాజ్యోతి**



భగత్ సింగ్, రాజ్ గురు,సుఖదేవ్ ల 93 వ వర్ధంతి సందర్భంగా భారత కార్మిక సంఘాల సమైక్య ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ పీ.డీ.ఎస్.యూ.రాష్ట్ర కమిటి పిలుపుమేరకు ఈ నెల 15 నుంచి 30 వరకూ వర్ధంతి వారోత్సవాలు ఖమ్మం జిల్లాలో కూసుమంచి మండలంలో పాలేరు గ్రామంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుక దేవ్ 93 వ వర్ధంతి సందర్భంగా పివైఎల్ జెండా ఆవిష్కరణ చేసి సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ పాలేరు డివిజన్ కార్యదర్శికామ్రేడ్ బజ్జూరి వెంకట్రామిరెడ్డి ఐ ఎఫ్ టు యు ఖమ్మం జిల్లా కార్యదర్శి ఐ వెంకన్న ముఖ్య వక్తలుగా పాల్గొని మాట్లాడుతూ హిందూ మతోన్మాద పాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా యువత తిరుగుబాటుకు సిద్ధం కావాలి అని పిలుపునిచ్చారు. ఈ దేశంలో స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం ప్రజలందరూ సమానత్వాపు జీవితం జీవించాలని బ్రిటీష్ వలస పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమంలో తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించిన విప్లవ వీరులు కామ్రేడ్ భగత్ సింగ్, రాజ్గురు, సుఖదేవ్, లు అన్నారు. ఉరికొయ్యలను ముద్దాడి ఈ దేశ యువతరానికి ఆదర్శంగా నిలివారన్నారు. వారి స్ఫూర్తి ఈ దేశానికి అవసరం అని అన్నారు. హిందూ మతోన్మాద ఫాసిస్టు విధానాలకు కార్పొరేటర్లు కు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్,93 వ వర్ధంతి వారోత్సవాలను జరపుకోవడం అత్యంత ప్రధానమైంది అన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ రైతాంగ వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో మతోన్మాద బిజెపి పార్టీకి ఫాసిస్టు నరేంద్ర మోడికి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు.